# 6

# యెహోషువ:
# కనానులో విజయం!

**చదువవలసిన అధ్యాయాలు:** 1-11, 13, 14, 18, 21-24.

## శీర్షిక

మోషేకు మారుగా ఇశ్రాయేలీయుల నాయకుడుగా వచ్చిన ప్రధాన పాత్ర పేరిట యెహోషువ గ్రంథం పిలువబడింది. అతని అసలు పేరు హోషేయ (సంఖ్యాకాండము 13:8), అంటే "రక్షణ" అని అర్థం; అయితే అతని పేరును మోషే యెహోషువగా మార్చాడు (సంఖ్యాకాండము 13:16), "యెహోవా రక్షణయైయున్నాడు" అని దానికి అర్థం, ఈ పుస్తకంలోని సంగతులకు యిది తగిన పేరైయుంది. "యెహోషువకు" క్రొత్త నిబంధన సమానమైన పేరు "యేసు."

## పూర్వ చరిత్ర

ఈ పుస్తకం ద్వితీయోపదేశకాండము వెంట వచ్చేదైనా, పాత నిబంధనలోని క్రొత్త విభాగానికి యిది నాంది పలుకుతుంది: (యూదుల) 12 చరిత్ర పుస్తకాలకు యిది మొదటిది. పాత నిబంధనలో తొలి 17 పుస్తకాలు పాత నిబంధన పుస్తకాలన్నిటికి చారిత్రక నిర్మాణాన్ని సమకూర్చుతాయి.

ఇశ్రాయేలీయులు యెహోషువ నాయకత్వం క్రింద చివరకు వాగ్దాన భూమిలో ప్రవేశిస్తారు. దేవుని సహాయముతో ఇశ్రాయేలీయులు దేశాన్ని జయిస్తారని పుస్తకంలోని తొలి భాగం తెలుపుతుంది. ఎరికోయు, హాయియు జయించబడి భూమి రెండు భాగాలుగా చేయబడింది. దేశంలో దక్షిణ భాగం మొదట జయింపబడింది. ఆ తరువాత ఉత్తర భాగం.

పుస్తకంలోని చివరి భాగం భూ విభజనలను గూర్చి తెలుపుతుంది. ప్రతి గోత్రము ఒక భాగాన్ని పొందింది. కాలేబు, యెహోషువలైన యిద్దరు నమ్మకమైన గూఢాచారులకు (వేగులవారికి) ప్రత్యేకమైన ఏర్పాటు చేయబడింది. లేవీయులకు పట్టణాలు వాటికి సంబంధిత పొలాలు వారసత్వంగా ఇవ్వబడ్డాయి. ప్రజలకు యెహోషువా సవాలు అతని మరణంతో పుస్తకం ముగించబడింది. యెహోషువ 11లోని మూడు వచనాలు: 15, 18, 23 పుస్తకాన్ని సంగ్రహం చేస్తాయి. 15, 20 సంవత్సరాల మధ్య చరిత్ర కవర్ చేయబడింది (24:29; ద్వితీయోపదేశకాండము 34:5-9).

పుస్తకం ఎవరు వ్రాశారో నిశ్చయంగా మనకు తెలియదు. ఫినెహాసు, ఎలీయాజరు

వారు సలహా యివ్వబడిన లేఖకులలో చేర్చబడ్డారు. యూదుల పారంపర్యం ఈ రచనను యెహోషువకు ఆరోపిస్తుంది. మనకు అందింపబడిన సమాచారం యెహోషువ లేఖకుడనేదానితో ఏకీభవిస్తుంది. 5:1లో ఉత్తమ పురుష ఉపయోగింపబడడం, లేఖకుడు యొర్దాను నదిని దాటినట్టు సూచిస్తుంది; మొత్తమో లేక కొంత భాగమో ఈ పుస్తకంలోని సమాచారాన్ని యెహోషువ వ్రాసినట్టు 24:26 పలుకుతోంది. యెహోషువ ఈ పుస్తకాన్ని వ్రాసియుంటే, యెహోషువ మరణం ఈ పుస్తకం యొక్క చివరి వర్ణనలో దాఖలు చేయబడింది గనుక మరొక వ్యక్తి ఈ వర్ణనను అందులో చేర్చియుండవచ్చు.

**అవుట్‌లైన్**

పరిచయం: నాయకత్వం యెహోషువకు అప్పగింపబడింది (1).

I. దేశాన్ని జయించడం (2-12).
   - A. యెరికోను వేగు చూడడం (2).
   - B. యొర్దానులో ఆరిన నేలను దాటిపోయి రాళ్లను గురుతుగా ఉంచుట (3, 4).
   - C. యుద్ధానికి సిద్ధపడడం (5).
   - D. యెరికోను స్వాధీనం చేసికొనడం (6).
   - E. హాయిని వశపరచుకొనడంలో సమస్య; ఆశీర్వాదములు, శాపాలు చదువబడ్డాయి (7, 8).
   - F. యుక్తిగల గిబియోను; దక్షిణాది రాజులతో యుద్ధం (9, 10).
   - G. ఉత్తరాది రాజులను ఓడించడం (11).
   - H. యుద్ధముల సంగ్రహము (12).

II. భూమిని పంపిణీ చేయడం (13-22).
   - A. రెండున్నర గోత్రములవారి స్వాస్థ్యం (13).
   - B. కాలేబుకు స్వాస్థ్య భాగం (14).
   - C. యూదా గోత్రములో మిగిలినవారికి స్వాస్థ్యం (15).
   - D. మిగిలిన యోసేపు పిల్లలకు స్వాస్థ్యం (16, 17).
   - E. మిగిలిన ఏడు గోత్రాలకును, యెహోషువకును స్వాస్థ్యం; ప్రత్యక్షగుడారం వేయబడింది (18, 19).
   - F. ఆశ్రయపురములు (20).
   - G. లేవీయులకు స్వాస్థ్యం (21).
   - H. రెండున్నర గోత్రములవారు ఇండ్లకు వెళ్లడం, జ్ఞాపకార్థ బలిపీఠం ఏర్పాటు చేయబడింది (22).

ముగింపు: యెహోషువ వీడ్కోలు, మరణము (23, 24).

**యెహోషువనుండి పాఠాలు**

విశ్వాసం ద్వారా విజయాన్ని దేవుని ప్రజలు ఎలా పొందగలిగారో యెహోషువ గ్రంథం తెలుపుతుంది. దేవుడు తన ప్రజలతో కూడ ఉండి తన ప్రజలకు విజయాన్ని ఎలా ప్రసాదించాడో గొప్ప భాగాలు ఈ పుస్తకంలో ఉన్నాయి - వారాయనయందు విశ్వసించి ఆయనకు లోబడినట్టయితే. వాటిలో ఒక భాగం 1:5-9.

దేవునికి లోబడే విషయంలో, చిట్ట చివరలకు వెళ్లడం సులభం: కుడివైపున చివరకు వెళ్లి లీగలిజం (దేవుడు బంధించని చట్టాలను బంధించడం) ఎడమవైపు చివరకు వెళ్లి లిబరలిజం (దేవుడు బంధించినదాన్ని విప్పడం). 1:7లో ఈ రెంటికి మధ్య బ్యాలెన్స్ కుదర్చడానికి ప్రయాసపడాలి: "నీవు దానినుండి కుడికిగాని యెడమకుగాని తొలగి పోకూడదు."

"శిబిరములో పాపమున్నప్పుడు" దేవుని ప్రజలు జయము పొందరని ఆకాను పాపాన్ని వెంబడించిన సంభవాలు ప్రదర్శిస్తాయి. 7:20, 21లో, ఒక మనిషి జీవితంలో పాపం ప్రవేశించి ఎలా ఎదుగుతుందో కనుగొనగలం. దీన్ని యాకోబు 1:14, 15తో పోల్చు.

యెహోషువలోని లేఖన భాగాలకు చాలా క్రొత్త నిబంధన రెఫరెన్సులున్నాయి. (అపొస్తలుల కార్యములు 7:16; 13:19; హెబ్రీయులకు 4:8; 11:22, 30, 31; 13:5; యాకోబు 2:25 గమనించు.) ప్రభువైన యేసుకు సంబంధించి తన పితరురాలైన రాహాబు కథ బహు ప్రాధాన్యత కలిగియుంది (మత్తయి 1:5).

---

## గోడలు కూలిపోయాయి (యెహోషువ 6)

యెహోషువ నాయకత్వం క్రింద ఇశ్రాయేలీయులచే కనాను దేశము జయింపబడిన సంగతి యెహోషువ గ్రంథం తెలుపుతుంది. "విశ్వాసం ద్వారా విజయం" ఈ రచన యొక్క చర్చనీయాంశమైయుంది (1:5-9). మనమందరం విజయవంతమైన జీవితాలు జీవించాలని యిష్టపడతాం. ఇశ్రాయేలీయులకు దేవుడు ప్రసాదించిన విజయము యొక్క విజయాన్ని చూచి మనం ఎలా సాధించాలో నేర్చుకుందాం: యెరికో యుద్ధం (పాత పాటలోని మాటలు ఉపయోగించితే) "గోడలు దొర్లుకొంటూ పడిపోయాయి"! ఈ గోడలు మూడు అంతస్థుల ఎత్తునను 18 అడుగుల మందముగలవైయున్నాయి!

పడిపోవలసిన "గోడలు" మనకందరికి ఉన్నాయి: దేవునికిని మనకును మధ్య గోడలు, మనకును యితర జనులకు, మనం ఏమైయున్నాము, ఏమైయుండాలి అనేదానికి మధ్య గోడలు. మనము వివాహము కుటుంబమనే గోడలు, ఆర్థికపు గోడలు, ఆరోగ్యపు గోడలు, ఉద్దేశ్యపు గోడలు కలిగియుంటాం. మనకు ఎరుకైన ఈ కథ నాలుగు పాఠాలను ఉపదేశిస్తుంది. "గోడలు దొర్లుకొంటూ పడిపోడానికి" అవసరమైన నాలుగు విషయాలు:

I. దేవుని మార్గాలు గౌరవింపబడాలి.

A. బైబిలు క్లాసులో ఏమి నేర్చుకున్నాడో ఒక చిన్న బాలుడు తన తల్లికి

చెప్తుతున్నాడు: "యెరికో గోడలను చదును చేయడానికి వారు విమానాలను, ట్యాంకులను, మిసైల్స్‌ను తీసికొనిపోయారు." అతని తల్లి అనుమానపడి, "నిశ్చయంగా మీ టీచర్ కథ ఆలాగే చెప్పిందా?" అని అడిగింది. "లేదు, కాని ఆమె చెప్పినట్టు నేను నీకు కథ చెప్పితే, నీవు నన్ను తప్పక నమ్మవు" అని చిన్నవాడు చెప్పాడు. వాస్తవానికి, యెహోషువ 6 పట్టణాన్ని ఎలా పట్టుకుంటామో చెప్పదు – పైగా ఆ దినాల్లో సైన్యాలు పట్టణాలను పట్టుకునే విధానం అది కానే కాదు. తీవ్రంగా ఢీకొనేవి, విల్లువిద్యలు, గోపురాలు పైకి ఎక్కు నిచ్చెనలు, యుద్ధానికి సంబంధించిన యితర యంత్రాలు వాడేవారు. తాను అనుకున్న పద్ధతిని దేవుడు ఎందుకు కోరుకున్నాడు?

1. "నా మార్గములు మీ మార్గములవంటివి కావు" అని ఆయన అంటున్నాడు. "ఇది నా విజయము, మీది కాదని" మీరు తెలిసికోగోరుతున్నాను.
2. యెహోషువయు ఇశ్రాయేలీయులును దేవుని మార్గాలను గౌరవించారు; ఎందుకంటె అలా దేవుడు సెలవిచ్చాడు, అరణ్యంలో నలభై సంవత్సరాలు, దేవునికన్నీ తెలుసునని వారికి నమ్మకాన్నిచ్చాయి.

B. దేవుని మార్గాలు మన మార్గాలు కావన్నది ఇంకా నిజం (యెషయా 55:8, 9).

1. పురుషులు దేవుని రక్షణ, శరణాగతి, నీతి, మతం అన్న విషయాలను గురించి సామాన్యంగా మరొకసారి ఆలోచిస్తారు.
2. దేవుని తీరును మనం అర్థం చేసుకున్నామని కాదు, మనం దేవుని విధానాలను అంగీకరించాలి, మన్నించాలి. ఎందుకంటే దేవుడు చెప్పాడు కాబట్టి. దేవుని ప్రణాళిక పని చేస్తుంది.

II. దేవుని ఈవులు అంగీకరింపబడాలి.

A. ఈ కథలో కృపమీద శక్తివంతమైన సందేశముంది. దేవుడు ఆ పట్టణాన్ని ఇశ్రాయేలీయులకు యిచ్చినట్టు గమనించు (6:2, 16). అంటే, వారు ఏమియు చేయనవసరం లేదని దాని భావమా? లేదు, ఆ ఈవిని *అంగీకరించడానికి* వారు యింకను కొన్ని సంగతులు చేయవలసియుంటుంది (6:3నుండి.).

B. నేడు, మనం కృపచేతనే రక్షింపబడ్డామని ప్రజలు నేర్చుకొన్నప్పుడు (ఎఫెసీయులకు 2:5), "మనం చేయవలసింది ఏమీ లేదని" కొందరంటారు. బహుమానాలు అంగీకరింపవచ్చు, నిరాకరింపబడవచ్చు. మనం ఏమి చేయాలని దేవుడు చెప్పాడో దాన్ని జరిగిస్తూ మనం దేవుని ఈవిని అంగీకరింపవలసియుంటుంది.

1. ఆత్మ సంబంధమైన దేవుని వరములను మనం విశ్వాసంతో అంగీకరించవలసియుందని ఎఫెసీయులకు 2:8 నొక్కి చెప్పుతుంది. మనకు విజయాన్ని యిచ్చేది విశ్వాసమే (1 యోహాను 5:4)!
2. అది మృతమైన, పని చేయని విశ్వాసము కాదు (యాకోబు 2:14–26). మనకు సజీవమైన, చురుకైన విశ్వాసం కావాలి (గలతీయులకు 5:6). ఇశ్రాయేలీయులు దేవునియందు నమ్మికయుంచారు గనుక, వారాయనకు లోబడ్డారు.

III. మన విశ్వాసము వ్యక్తపరచబడాలి.

A. విశ్వాసమువలన యెరికో గోడలు కూలిపోయినట్లు హెబ్రీయులకు 11:30 నొక్కి చెప్పుతుంది, కాని "తరువాత" అనే మాటను గుర్తించు. ప్రజలు అనేక సంగతులు జరిగించిన తరువాత (6:8నుండి.).

B. ఆలాగే దేవునియందలి మన విశ్వాసము వ్యక్తపరచబడాలి.

1. క్రైస్తవుడుగా మారడానికిగాను (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:36–38; 8:35–39).
2. క్రైస్తవ జీవితాన్ని జీవించడానికిగాను ప్రకటన 2:10: "నమ్మకముగా ఉండుము" అనేదానికి అక్షరార్థంగా "పూర్ణ నమ్మికతో" అని అర్థం.

IV. మన విధేయత పరిపూర్తి కావాలి.

A. మొదటి దినాన జనులు పట్టణాన్ని చుట్టివచ్చే దృశ్యాన్ని ఊహించు. మొదటి రోజు, రెండో రోజు, ... ఆరవ రోజు ... ఏమే జరుగలేదు. ఏడవ రోజు ఆరవసారి కూడ ఏమీ జరుగలేదు: భూమి ఏమీ కంపించలేదు; గోడల్లో బీటలు కన్పించలేదు. ఏడవ దినాన ఏడవమారు పట్టణాన్ని చుట్టివచ్చి బూరలు ఊదినప్పుడు, జనులు కేకలు వేశారు, అప్పుడు గోడలు కూలిపోయాయి (6:20). ఏడు దినములవరకు ప్రదక్షిణము చేయబడిన తరువాత యెరికో గోడలు కూలినట్లు హెబ్రీయులకు 11:30 నొక్కి చెప్పుతుంది.

B. సంపూర్ణమైన విధేయత ఎల్లప్పుడు మన జీవితాల గురి అయ్యుండాలి (మత్తయి 7:21; హెబ్రీయులకు 5:8, 9). మనం ఎన్నడూ ఆ గమ్యాన్ని చేరలేకపోవచ్చు, దేవుడు ఏమి కావాలని మనలను కోరుకుంటాడో దానికి ఏ మాత్రమును తక్కువైన గురి ఉండకూడదు, అది మన ఆత్మలను పాడుచేయవచ్చు.

ముగింపు

దేవునితో మనం వాదించకూడదు. మనం దేవునియందు విశ్వాసముంచి (హెబ్రీయులకు 13:5బి, 6) ఆయన చెప్పినదాన్ని చేద్దాం. అప్పుడు మన గోడలు కూడా కూలిపోతాయి! దేవుని మార్గాలను మనం పూర్ణంగా గ్రహించలేకున్నా, అవి పని చేస్తాయి!